
# ఓఆర్ఆర్‌పై నుంచి ట్యాంకర్ బోల్తా

**శామీర్‌పేట్, జూన్10, ప్రభాతవార్త:**
ఓఆర్ఆర్‌పై నుంచి ట్యాంకర్ బోల్తా పడిన సంఘటన మంగళవారం శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ట్యాంకర్ డ్రైవర్ మహమ్మద్ ఫయాజ్ (40) ముంబై నుండి శంబాపేట్‌లోని అల్‌మెలో కంపెనీకి కెమికల్స్ సరఫరా చేసి వచ్చుచుండగా మార్గమధ్యలో 65 కిలో మీటర్ స్టోన్ దాటిన తరువాత డ్రైవర్ మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన ట్యాంకర్ ఓఆర్ఆర్‌పై నుండి కింద పడిపోయింది. ట్యాంకర్ యజమాని బిలాల్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా క్రేన్ సహాయంతో ట్యాంకర్‌ని తొలగించే సమయంలో ట్యాంకర్‌లో ఉన్న కెమికల్స్ లీకై మంటలు వ్యాపించాయి.
ఈ మంటల్లో చుట్టుప్రక్కల ఉన్న చెట్లు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఈ కేసును శామీర్‌పేట పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# మూడు నెలల బియ్యం ఒకే సారి పంపిణీ

## -జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** జిల్లాలోని తెల్ల రేషన్ కార్డు దారులకు సంబంధించిన మూడు నెలలకు రావాల్సి బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ మాసంలో మూడు నెలలకు (జూన్, జూలై, ఆగస్టు) సంబంధించిన సన్న రేషన్ బియ్యం సరఫరా చేయుటకు ప్రభుత్వము సంబంధిత అధికారులకు ఆదేశించటం జరిగింది. రేషన్ కార్డుదారులకు జూన్ మాసంలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఇవ్వబడు ను, ఇట్టి బియ్యము జూన్ 1వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీ వరకు ఇవ్వబడునని ఆయన తెలిపారు. ఇప్పటికే సంబంధిత రేషన్ షాప్ లకు సన్నబియ్యము పంపడం జరిగిందని, కార్డుదారులందరూ జూన్ 30వ తేదీ వరకు రేషన్ బియ్యం సంబంధిత రేషన్ షాపులో పొందవచ్చునని పేర్కొన్నారు. ఇట్టి అవకాశము ు ప్రతి కార్డుదారులు గమనించి రేషన్ బియ్యం పొందగలరని తెలిపారు.

# పిసిసి చీఫ్‌కు ఘన స్వాగతం



పిపిసిసి చీఫ్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ జూన్ 10 ప్రభాతవార్త:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పిసిసి చీఫ్ నందిగామ కు చేరుకోగానే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుష్పగుచ్చం అందజేసి శాలువ కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా అభిమానులు టపాకాయలు కాలుస్తూ క్రేన్ సాయంతో భారీ గజమాలను వేశారు. స్వాగతించిన వారిలో మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు కాశీనాథ్ రెడ్డి, జిల్లెల్ల ర్నా రెడ్డి, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి హరినాథ్ రెడ్డి, జే సుదర్శన్ గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, సి మల్లేష్, సత్యనారాయణ గౌడ్, కావలి కృష్ణ, యేన్నం భూపతిరెడ్డి, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, మెడికల్ రవి, బుయ్యని వీరేందర్, మంకాల శ్రీశైలం, ఆవులమంద శివ, జ్ఞానేశ్వర్, నవపేట్ రవీందర్ గౌడ్, పి శ్రీను నాయక్, రాధాకృష్ణ, విగ్నేష్ రెడ్డి, గుండు బావి సుధాకర్ రెడ్డి, పాండు, రఘుపతి రెడ్డి, సుక్యనాయక్, ఎమ్మె సత్తయ్య, సి కృష్ణగౌడ్, కుందారం వెంకటరెడ్డి, బి జంగయ్య గౌడ్, తుమ్మల నరసింహులు, బాల్రాజ్ ,పిట్టల రాములు, గంగిశెట్టి శ్రీశైలం, లు ఉన్నారు.

# హైకోర్టు తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు చెంపపెట్టు

**మహేశ్వరం, జూన్ 10 ప్రభాతవార్త :** తుక్కుగూడ మున్సిపాలిటీ రెవెన్యూ పరిధిలో గత బీఆర్ఎస్ ఆయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి - 2023లో నిరుపేదలకు ఇండ్ల ఎంపిక చేశారు. మహేశ్వరంలో ఉన్నటువంటి స్థానికులకు ఇవ్వకుండా హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిదిలోని యాకుత్‌పుర, చంద్రాయన్‌గుట్ట, చార్మినార్ ఈ విధంగా నగరంలోని కొన్ని ముస్లీం ప్రాంతాలకు చెందిన వాళ్లకు ఇండ్లు కేటాయించడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు చేపట్టి హైకోర్గులో పిటీషన్ దాఖలు వేశారు. అయితే తుక్కుగూడ మున్సిపాలిటీ పరిదిలోని సర్దార్‌నగర్, మంఖాల్, ర్యావిరాల, ఇమామ్‌గూడ, తుక్కుగూడ ప్రాంతాలకు చెందిన స్థానికులకు ఇండ్లలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అయితే ఎట్టకేలకు హైకోర్టు మా డిమాండ్లకనుగుణంగా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ అన్నారు. తమ రాజకీయ లబ్ధికోసం తుక్కగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లను పాతబస్తీ వారికి ఇవ్వాలనుకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టులాంటిదన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సబితాఇంద్రారెడ్డి తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న 300 మందికిపైగా మహిళలపై అదికార బలాన్ని ప్రయోగించి అన్యాయంగా అరెస్టు చేయిచిందన్నారు. న్యాయం కోసం, పేదల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని అణచివేయాలని ఎన్నో ప్రయత్నాలు చేసినా, చివరికి న్యాయం గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. స్థానికులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మేము చేసిన పోటాటానికి మద్దతుగా నిలిచిన ప్రజలకు, మంఖాల్ డబుల్ బెడ్ రూమ్ సాధన సమితికి, వివిధ సంఘాలకు హృదయ పూర్వక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కేవలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధికి మాత్రమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇండ్ల కేటాయింపులకు వర్తిస్తుందని, ప్రభుత్వం న్యాయస్థానం ఇచ్చిన తీర్పును వక్రీకరించకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# తలసాని శంకర్‌యాదవ్ సేవలు మరువలేనివి

**శామీర్‌పేట్, జూన్10, ప్రభాతవార్త:**



తలసాని శంకర్‌యాదవ్ విగ్రహన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి హారీష్‌రావు

తలసాని శంకర్‌యాదవ్ సేవలు మరువలేనివని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు మోండా మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంకోసం తలసాని శంకర్‌యాదవ్ ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విగ్రహన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి లక్ష్మారెడ్డి, తలసాని శంకర్ యాదవ్ సోదరులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్‌లోడ్‌తో వెళుతున్న టిప్పర్లు

## ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

**పెద్దేముల్, జూన్10, ప్రభాతవార్త:** ఓవర్‌లోడ్‌తో టిప్పర్లు నడవడంతోకాంక్రీటు రోడ్డుపై పడుతోంది. ఫలితంగా వాహనాలు స్కిడ్‌అయి వాహనదారులుప్రమాదాల బారిన పడు తున్నారు. ప్రతినిత్యం మంబాపూర్ నుంచి తాండూరుకు ఓవర్‌లోడ్‌తో టిప్పర్లలో కంకర సరఫరా చేస్తున్నారు. అయితే కంకర రొడ్డుపై పడుతుండటంతోవాహనాలు స్లిప్ అయివాహన దారులుప్రమాదాలబారిన పడుతున్నారు. వికారాబాద్-తాండూరు ప్రధానరొడ్డు గుంతల మయమైనిత్యంప్రమాదాలు సంభవి స్తున్నాయి.



అందులో కంకర రొడ్డుపై పడి మరిన్ని ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. ఇంత తతంగం జరుగుతున్న పట్టించుకునేనాథుడేలేరని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.
ఈ క్రమంలో మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ చౌరాస్తా సమీపంలో ఓ యువకుడు బైక్‌పైవస్తుండగా రొడ్డుపై కంకర పడటంతో స్కిడ్‌అయికిందపడి గాయాలపాలయ్యాడు. దీంతో ఆగ్రహించిన మంబాపూర్ యువకులు రొడ్డుపై ఆందోళన దిగిఓవర్‌లోడ్ టిప్పర్లను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఓవర్‌లోడ్‌తో ఉన్నటిప్పర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఓవర్‌లోడ్‌తో నడుస్తున్న కంకర టిప్పర్లను. డస్ట్ టిప్పర్లను అరికట్టి సంబందిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. తాండూరు నుంచి ధారుర్‌కు వెళుతున్న రూరల్ సిఐ నగేష్ మంబాపూర్ వద్ద కాసేపు ఆగి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఓవర్‌లోడ్ వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భూసమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్, జూన్ 10ప్రభాతవార్త**
భూసమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోపడుతాయని జిల్లా కలెక్టర్‌ప్రతీక్‌జైన్ అన్నారు.
కొడంగల్ మండలం లోని రావులపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారులసమస్యలను స్వయంగా వివరాలు అడిగితెలుసుకున్నారు. ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి, వాటినిఅన్‌లైన్‌లోనమోదు చేస్తున్నారా.. అనిఅధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.
స్వీకరించినధరఖాస్తులకురసీదులు అందించాలని, సంభందిత రిజిస్ట్రర్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.
ధరకాస్తులస్వీకరణ, హెల్ప్‌డెస్క్‌లను రిజస్ట్రర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారిగా అర్జీలను విభజిస్తూ పక్కాగా రికార్డులను పొందిపర్చా లన్నారు. తహశీల్దార్ స్ధాయిలో పరిష్కరిచ దగిన ధరకాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలు సమర్పించే ప్రతిధరఖాస్తునుస్వీకరించాలని ,సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకుఅక్కడికక్కడేపరిష్కరించాలనిస ూచించారు. ఒకవేళసమస్యలనుపరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో ధరకాస్తు దారుడికి ఆవిషయాన్ని స్పష్టంగా అర్ధమయ్యే రీతిల ోతెలియజేయాలనిఅన్నారు. ఎట్టి పరిస్దితుల్లోనూ ధరఖాస్తుదారులను పదేపదే తిప్పుకో కూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చేవారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.



రావులపల్లి రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తిరికార్డుల ఆధారంగా వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్‌విజయ్‌కుమార్, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వసతిగృహ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త:** వసతి గృహాల్లోని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే దిశగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ సంక్షేమ అధికారులకు సూచించారు. మంగళవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నూతనంగా ఎంపికైన ఎనిమిది మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు తన చాంబర్ నందు శిక్షణలో భాగంగా వసతి గృహ నిర్వాహణపై పలు విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల యొక్క ఆరోగ్యం పట్ల విధి నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదేవిధంగా ఉన్నతాధికారుల నుండి వచ్చే ఎలాంటి సూచనలైన ు ఆదేశాల ు అ ుసరిస్తూ వసతి గృహ విద్యార్థులకు ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అ నుగుణంగా భోజన సౌకర్యం అందించాలని ఆయన తెలిపారు. మె నూ, ఆహార పదార్థాలు నిలువలు తదితర విషయాల ు ఎప్పటికప్పుడు రికార్డులల్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. సూచించారు.
వసతి గృహాలకు విద్యాశాఖతో అ నుసరించాల్సి న విషయాల పట్ల పలు సూచనల ు డీఈఓ ద్వారా తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సి న ముందస్తు జాగ్రత్తల గురించి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని సంప్రదిస్తూ ఉండాలని ఆయన తెలిపారు. ఆర్థిక నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణపై ట్రెజరీ అధికారుల సూచనల ు పరిగణలోకి తీసుకొని విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు. వసతి గృహాల పరిపాలనపై సంక్షేమ అధికారుల సూచనల ు తీసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిబిసిడిఓ ఉపేందర్, డిఇఓ రేణుకా దేవి, డీఎంహెచ్ఓ వెంకటరవణ, డిటిఓ జర్సన్ కుమార్, శుక్రవారం రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖకు ఇద్దరు, సాంఘిక సంక్షేమ శాఖకు ముగ్గురు, బీసీ సంక్షేమ శాఖకు ముగ్గురు కెటాయించబడిన వసతి గృహ అధికారులు శిక్షణలో పాల్గొన్నారు.

# గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో జోరుగా అక్రమ నిర్మాణాలు

## మూడు ఫ్లోర్ల అనుమతులు , ఆరు ఫ్లోర్ల నిర్మాణాలు అక్రమ నిర్మాణాలకు అడ్డు చెప్పని అధికారులు

**మేడ్చల్, జూన్10, ప్రభాతవార్త :** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో అనుమతులేని అపార్ట్‌మెంట్లు కోకోల్లలుగా వెలుస్తున్న పట్టించుకునే నాదుడే లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అక్రమార్కులు ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడుతున్నారు. మేడ్చల్ ఉమ్మడి మండలానికి చెందిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ నగరానికి ఆనుకుని ఉండడంతో ఇక్కడ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణదారులు మూడు ఫ్లోర్లకు అనుమతులు, ఆరు ఫ్లోర్ల నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతంలో పంచాయతీగా ఉన్న గుండ్ల పోచంపల్లి దినదినాభివృద్ధితో ముందుకు సాగుతుండగా ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కళాశాలలు వెలిశాయి. అదేవిధంగా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ ప్రాంతంలో పోలిస్తే ఇక్కడ కొద్దిగా భూమి రేటు తగ్గుకు తక్కువగా ఉండడంతో ఇక్కడ అధిక నిర్మాణాలకు అనువైన ప్రదేశం గా మారింది.
మున్సిపల్‌గా ఏర్పడిన అనంతరం ఇక్కడ బహుళ అంతస్తులు, విల్లాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలు ఏర్పడటమే కాకుండా మల్లారెడ్డి కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కలిగించడానికి ఇక్కడి ఉన్న స్థలంలో అధిక అంతస్తులు నిర్మించుకొని హాస్టళ్లకు లీజుకిచ్చారు. మరికొంతమంది వారే హాస్టల్‌లను ఏర్పాటు చేసుకొని అధిక లాభాలను అర్జిస్తున్నారు. హాస్టల్‌ను లీజుకు ఇవ్వాలంటే ఒక్కొక్క హాస్టల్లో సుమారు 100 మందికి తక్కువ కాకుండా ఉండాలని కనీసం మూడు ఫ్లోర్లైన ఉండాల్సి వస్తున్నది. ఇదే అదనుగా జీ ప్లస్ టూ అనుమతి తీసుకొని సుమారు 6 అంతస్తుల వరకు నిర్మాణాలు



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా వెలుస్తున్న బహుళ అంతస్తులు

చేపడుతున్నారు. మున్సిపల్ పాలకవర్గం ఉన్న సమయంలో కొంతమేర కౌన్సిలర్ల పరిశీలన ఉండేది కాని పాలకవర్గం కాలం ముగిసిన అనంతరం అధికారుల పాలనలో పర్యవేక్షణ లోపించి ఇక్కడ అక్రమ నిర్మాణాలను అడ్డుకునే వారు కరువయ్యారు. దీంతో అక్రమ నిర్మాణ దారులకు అడ్డు అదుపూ లేకుండా పోయింది. జీ ప్లస్ టూ భవణం నిర్మాణానికి మున్సిపల్ అనుమతి అవసరం కాగా అంతకుమించి నిర్మాణాలు చేపడితే నగరపాలక సంస్థ నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. నిబంధనలకు అనుగుణంగా అనుమతులు తీసుకున్నట్లయితే లక్షల్లో డబ్బులు ప్రభుత్వానికి చెల్లించే అవసరం ఉంటుంది. నిబంధనల ప్రకారం అనుమతి తీసుకుని ప్రభుత్వానికి డబ్బులు చెల్లిండమెందుకని స్థానికంగా ఉండే మున్సిపల్ కమిషనర్‌తో, అధికారులతో గుట్టు చప్పుడు కాకుండా మాట్లాడుకొని నిర్మాణాలు చేపడుతున్నారనే ప్రచారం కొనసాగుతున్నది. ఐదు నుండి ఆరు అంతస్తులతో నిర్మాణం చేపడుతున్న ఒక్కో భవణ నిర్మాణానికి సుమారు రూ. 5 లక్షలకు పైగా మున్సిపల్ అధికారులకు ముడుపులు చెల్లించాల్సి వస్తుందని అది తమకు ఎంతో గిట్టుబాటుగా మారిందని నిర్మాణదారులే చర్చించుకోవడం గమనార్హం. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నగరానికి ఆడుకుని ఉండడమే కాకుండా పెద్దపెద్ద అపార్ట్మెంట్లు వెలిసి సుమారు 10 నుంచి 15 ఫ్లోర్ల వరకు నిర్మాణాలు ఉండడంతో ఈ ప్రాంతాన్ని కొద్ది రోజుల్లోనే జీహెచ్ఎంసీలో విలీనం చేసే అవకాశం ఉంది. జీహెచ్ఎంసీలో విలీనమయితే తాము చేపట్టే నిర్మాణాలకు ఎక్కువ మొత్తంలో ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాల్సి వస్తుందని గమనించిన ఇక్కడి నిర్మాణదారులు ఇప్పుడే గుట్టుచప్పుడు కాకుండా అధిక ఫ్లోర్లతో భవనాలు నిర్మించి అనుమతులను క్లియర్ చేసుకుంటున్నారు.
ఇప్పుడు పాలకవర్గం లేని గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ అధికారుల హవాలో కొనసాగుతుంది. ఇదే అదనుగా భావించిన అధికార వర్గం ఇష్టం వచ్చిన రీతిలో డబ్బులు దండుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అదికారులు కోట్లల్లో డబ్బులు సంపాదించాలని విచ్చలవిడిగా అక్రమ దారులకు వత్తాసు పలుకుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ భవణాలు ఏర్పడితే భవిష్యత్‌లో వసతులు కరువై ప్రజలే ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయం గండి కొడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాల పై దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ముదిరాజ్ సంఘం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తలకొండపల్లి జూన్10, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడుమక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్రమంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల ముదిరాజ్ కులస్థులు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బోల్ల యాదగిరి ముదిరాజ్, ముదిరాజ్ పెద్దల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిని చేయడంతో ముదిరాజ్ సంక్షేమశాఖ అభివృద్ధి చెందుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చన్నారు.
బిసి, యస్సి, ఎస్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఆయా వర్గాల ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రి వర్గంలో తిసుకోవడం వెనుకబడిన కులాలకు చేయడం ఒక్కకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితం అయిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు.
6 గ్యారెంటీ పథకాల అమలుతో రేవంత్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య, , జాజాల నరేష్ ముదిరాజ్ సప్పిడి మల్లేష్ ముదిరాజ్ ధ్యాస మోని ఆంజనేయులు ముదిరాజ్ సప్పిడి నరసింహ ముదిరాజ్, మైసయ్య, అనుపటి సత్తయ్య, నరేష్, శంకర్, నూకమ్ శేఖర్, ఉపనమని నరసింహ, మల్లేష్, శేఖర్, సత్యం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాపోల్ గ్రామం లో దారుణ హత్య

**పరిగి రూరల్, జూన్10, ప్రభాతవార్త:** పరిగి మండల పరిధిలోని రాపోల్ గ్రామంలో దారుణంచోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయగా ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం అర్థరాత్రి రాపోల్ గ్రామంలో గండు నర్సమ్మ, తన కొడుకు రాజేందర్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేశారు. ఈ ఘటనలో గండు నర్సమ్మ (60) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా కొడుకు రాజేందర్ కు తీవ్ర గాయాలు అవడంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. నలుగురు అ నుమానితుల ు పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. హత్యకు దారితీసిన కారణాలు తెలియాల్సి ఉంది.

## పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు : దానం నాగేందర్




పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగభూషణంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త**

టీపిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నాగభూషణంను మంగళవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు తప్పక లభిస్తుందని తెలిపారు. అనంతరం పిసిసి ప్రధాన కార్యదర్శగా నియమితులైన నాగభూషణం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, వికాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా జగదీశ్వర్ నియామకం

-పార్టీకి విధేయుడిగా ఉంటూ పనిచేస్తా

**చిక్కడపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బడుగు, బలహీనవర్గాల ప్రముఖుడు సంగిశెట్టి జగదీశ్వర్ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీకి అంకితమైన జగదీశ్వర్ గతంలో కూడా టిపిసిసి కార్యవర్గంలో రాష్ట్ర స్థాయిలో విశేషంగా సేవలందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కూడా పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ తనకు ఏ బాధ్యతను అప్పగిస్తే ఆ బాధ్యతకు న్యాయం చేసిన ఘనతను సొంతం చేసుకున్నారు. మంగళవారం చిక్కడపల్లిలో సంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆస్పత్రి శుభ్రతకు ప్రజలు సహకరించాలి

- గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్



నూతన టాయిలెట్స్ బ్లాక్ ప్రారంభించిన డాక్టర్ రాజకుమారి

**సికింద్రాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:**

రోగులు, వారి సహాయకుల కోసం ఆధునీకరించిన నూతన టాయిలెట్ బ్లాక్‌ను గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి ప్రారంభించారు. ప్రధాన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఎనిమిది అంతస్తులతో పాటు అన్ని వార్డులో సుమారు 500 పైగా పాత టాయిలెట్‌లను సమూలంగా మార్చినట్లు ఆమె తెలిపారు. శిథిలావస్థకు చేరిన డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మార్చడానికి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆమె అన్నారు. పారిశుధ్య సిబ్బంది 24 గంటలు పని చేస్తుంటారని, ప్రజలు కూడా బాధ్యతగా పరిసరాలను, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడానికి సహకరించాలని ఆమె కోరారు. దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని అన్నారు. తాగునీటి సరఫరా కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆర్ఎంఒలు డాక్టర్ యోగేందర్, డాక్టర్ నవీన్, టీజీఎంఎస్ఐడీసీ డిప్యూటీ ఈఈ అనిల్ కుమార్, ఏఈ భీమన్న, ఇంచార్జీ జగదీష్ ప్రసాద్ పాల్గొన్నారు.

## 27న మహిళలకు మార్గదర్శకమైన దేవి లాంచ్




లోగో ఆవిష్కరిస్తున్న సినీనటి ఐశ్వర్య రాజేష్, యాంకర్ సుమ తదితరులు

**సైఫాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:** మహిళల మార్గదర్శక సమూహం అయిన దేవి (డిఈడబ్ల్యూఐ-డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉమన్ ఇన్నోవేటర్) లోగోను సినీనటి ఐశ్వర్య రాజేష్, ప్రముఖ యాంకర్ సుమ కనకాల మంగళవారం నాడిక్కడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సలహారులు మడిపడిగె రాజు, వైస్-ఛైర్ పర్సన్ డా.కళ్యాణి గుడుగుంట్ల, వ్యవస్థాపకులు డా.కొల్లి సౌమ్య మాట్లాడుతూ డాక్టర్ వేముల నీలిమ చేత స్థాపించబడ్డ ఈ సంస్థ, ఎపెక్స్ ఛైర్ పర్సన్ సద్యవతి ప్రసన్న మడిపడిగె (ఎంఎంఎన్-మీటింగ్ మిలియన్స్ నెట్ వర్క్ మార్గదర్శకంలో రూపుదిద్దుకున్న దన్నారు. వివిధ వృత్తి పరమైన వ్యాపార నేపథ్యాల నుంచి వచ్చిన మహిళలు కనెక్ట్ అవడానికి సహకరించడానికి వృద్ధి చెందడానికి ఒక బలమైన వేదికను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వివిధ వృత్తుల నుంచి వచ్చిన మహిళలందరికి దేవి సభ్యత్వం అందుబాటులో ఉంటుందన్నారు. దేవి అధికారిక గ్రాండ్ లాంచ్ ప్రముఖుల సమక్షంలో ఈ నెల 27న 108 వ్యవస్థాపక సభ్యుల సమక్షంలో జరుగుతుందన్నారు. ఆసక్తి గల మహిళలు 9885 657619, 93933 93633లో సంప్రదించి దరఖాస్తు చేసు కోవాలని వారు తెలిపారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నిజాంపేట్, జూన్ 10, ప్రభాతవార్త :** విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా బుధవారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. 11కేవీ బి.వి.ఆర్.ఐ.టి ఫీడర్‌లో నేడు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు సత్యం వ్యాలీ, సత్యం హైట్స్, బి.వి.ఆర్.ఐ.టి కళాశాల, పూజిత లేఅవుట్ ప్రాంతాలు. 11 కేవీ జిపిఆర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు జీపీఆర్ కాలనీ, విజయ దుర్గ కాలనీ, ఐడిపిఎల్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని తెలిపారు. ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్ లో..11కేవీ న్యూ శ్రీనివాస కాలనీ ఫీడర్, 11కేవీ పాండురంగ ఫీడర్‌లలో నేడు ఉదయం 9 నుండి 12 గంటల వరకు సర్వే నెంబర్ 191, ఎన్టీఆర్ నగర్, శ్రీనివాస కాలనీ, ఆదిత్య సరస్సు, తిరుసంకల్ప్, శ్రీ బాలాజీ, లేక్‌బ్రిడ్జ్ అపార్ట్‌మెంట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు నిజాంపేట ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## దళితుల కోసం పోరాటం చేసిన మహనీయుడు కుసుమ ధర్మన్న

**చిక్కడపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:** వివక్షత ఎదుర్కొంటున్న దళితుల కోసమే కాక సమాజంలో వున్న పలు రుగ్మతల పై అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప వ్యక్తి కుసుమ ధర్మన్న అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. మంగళవారం ఎందరో మహానుభావులు మధురస్మృతులలో భాగంగా తొలి దళిత కవి, వ్యాసకర్త, ఉద్యమకారుడు కుసుమ ధర్మన్న యాదిలో కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి.ఎస్.జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్భ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను తెలుగు వారికి పరిచయం చేసిన ధర్మన్న గాంధీ అనుచరుడు ఐనప్పటికీ దళుతుల విషయంలో రాజీ పడలేదని చెప్పారు. తెలంగాణ ప్రాంతం భాగ్య రెడ్డి వర్మతో కలసి హైదరాబాద్ నగరంలో పలు ఉద్యమ సభలు జరిపారని గుర్తు చేసుకున్నారు. అయన రచించిన ఖిమా కొద్దీ నల్ల దొర తనంఖి నాటి సమాజ పరిస్థితికి దర్పణం అన్నారు. అంటరాని తనం పోయినప్పుడే నిజమైన స్వాతంత్రం అని ధర్మన్న చెప్పేవారని, అయన



ప్రసంగిస్తున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్

ఆశయం నేటికీ నెరవేరలేదనీ, నేటికీ వివక్షత దేశంలో కొన్ని ప్రాంతాలలో వుందని అవేదన వెలిబుచ్చారు. అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ కుసుమ ధర్మన్న రచనలు తక్కువ చేసినా సమాజాన్ని ప్రభావితం చేశాయని అయన జీవిత కథ సిలబస్‌లో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సినీ నటుడు మాణిక్, గాయని గరిమెళ్ళ సీత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాటం చేసిన వారికి పదవులు దక్కటం లేదు

-మాజీ ఎంపి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్

**ముషీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర క్యాబినేట్‌లో తెలంగాణ కోసం పోరాటం చేసిన వారికి పదవులు దక్కలేదని, ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తులు, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారు పదవులు అనుభవిస్తున్నారని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం కవాడిగూడలోని బండమైసమ్మ కమ్యూనిటీహాల్‌లో ముషీరాబాద్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పుడున్న మంత్రులను చూస్తే బాధగా ఉందని, నిన్న ప్రకటించిన టీపీసీసీ కమిటీ జాబితాలో కూడా కష్టపడ్డ వారికి కాకుండా కొత్త వారికి అవకాశం కల్పించి, అన్యాయం చేశారని ఆరోపించారు. 2023 సాధారణ ఎన్నికలలో ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకోసం కర్ణాటక సీఎం సిద్దిరామయ్య, డిప్యూటి సీఎం డి.కె.శివకుమార్‌లు వచ్చి ప్రచారం చేసినప్పటికీ ముషీరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే క్యాబినేట్‌లో మంత్రి పదవి వచ్చి ఉండేదని, అనునిత్యం ముషీరాబాద్ ప్రజలకు అందుబా



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్

టులో ఉండేవాడినని అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గానికి రావాలంటేనే ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాబోయే గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. టీపీసీసీ రాష్ట్ర పరిశీలకులు రాచమల్ల సిద్ధేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. కష్టపడే వారికి కార్పోరేటర్ టిక్కెట్‌లతో పాటు నామినేటెడ్ పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్యకర్తలు ఎవరూ నిరాశకు గురికాకుండా పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు కల్పనాయాదవ్, రమేష్, మాజీ కార్పోరేటర్ వాజిద్‌హుస్సేన్, నేతలు చంద్రశేఖర్, ప్రభాకర్, అభిషేక్ కెనడి, సాయిబాబా, అంజియాదవ్, మేడి సురేష్, మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మారిశెట్టి నర్సింగ్ రావు, ధర్మేందర్, డివిజన్ అధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.

## విద్యార్థి వ్యతిరేక బస్‌పాస్ చార్జీల పెంపును ఉపసరించుకోవాలి

**హైదరాబాద్ జూన్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన టిజిఎస్ఆర్‌టిసి బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఏఐడిఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వవి.నాగరాజు డిమాండ్ చేశారు. బస్ పాస్ చార్జీల పేరుతో విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్న ఆర్టీసీ వైఖరి నశించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆందోళన చేపట్టింది. విద్యార్థుల బస్ పాస్ చార్జీలపై 50 పెంపును విధించిన టిజిఎస్ఆర్‌టిసి విద్యార్థి వ్యతిరేక నిర్ణయాన్ని ఏఐడిఎస్ఓ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇప్పటికే అనేక ఆర్థిక సమస్యలతో చదువును నెట్టుకొస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని, 2022 సంవత్సరం కన్నా ముందు నెలకు ..రూ.150 నుంచి రూ.190 మధ్యలో ఉన్న విద్యార్థి బస్ పాస్ ధరను 2022 సంవత్సరంలో రూ.450కి అన్యాయంగా పెంచడం జరిగిందని, ఇప్పుడు దాన్ని మరింత పెంచుతూ రూ.600కు చేర్చడం అనేది పూర్తిగా పేద విద్యార్థులపై పట్టింపు లేని చర్య అని విమర్శించారు. ఇప్పటికే బస్ పాస్ చార్జీలు సమకూర్చుకోలేక ఎంతోమంది విద్యార్థులు వారి కళాశాలలకు వెళ్లలేని పరిస్థితి ఉందని, ఇప్పుడు అది మరింత పెరుగుతుందని, చార్జీలను పెంచేటప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాలు తదితరుల అభిప్రాయాలు తీసుకోవడం సరైన పద్ధతి అని, . అలాకాకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం ఖండించాల్సిన విషయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల మంది విద్యార్థులపై, నగరవ్యాప్తంగా 2.5 లక్షల మంది ప్రజలపై ప్రభావం చూపించే నిర్ణయాన్ని ఎంతో జాగ్రత్త తీసుకోవాల్సి ఉండగా అలా చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. బస్ పాస్ తో పాటు సర్వీస్ ఛార్జ్ రూ.30, లేట్ అయినప్పుడు లేట్ ఫీ తీసుకున్నప్పటికీ పాస్ లో రోజుల సంఖ్యను తగ్గించడం జరుగుతుంది. ఇవన్నీ విద్యార్థులపై అధిక భారాలేనని అన్నారు.

ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకొని ప్రజలు, విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గిస్తూ సరసమైన ధరలను అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఉద్యమానికి విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు సామాన్య ప్రజలు అన్ని విధాల సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


## ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు పులిపాటి రాజేష్ కుమార్, కె.రవి రాజ్

**చార్మినార్, జూన్ 10 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్బంగా పాతబస్తీలోని అన్ని దేవాలయాలతో పాటు బహదూర్‌పుర నియోజకవర్గంలోని దేవాలయాలలో ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.రవిరాజ్‌లు కోరారు. పాతబస్తీలోని అన్ని చిన్న దేవాలయాలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే బోనాల నిధులను పది శాతం పెంచాలని వారు మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నల్లవాగు హిందూ శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు



కార్యక్రమంలో పాల్గొన్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్, కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, జూన్ 10 ప్రభాతవార్త :**

పాతబస్తీ చాంద్రాయణగుట్ట నల్లవాగు శ్మశాన వాటికలో 11 లక్షల రూపాయల 50 వేల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించిన స్నానపు గదులను మంగళవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్, కాంగ్రెస్ ఓబిసి సెల్ నగర ఉపాధ్యక్షులు కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లవాగు శ్మశాన వాటిక అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగ్యనగర్ బ్యాగరి సంఘం అధ్యక్షులు పేరోజి సాయినాథ్, ప్రతినిధులు సాయిలు, ప్రదీప్, వీరేందర్, జయలక్ష్మీ, జయమ్మ, అజయ్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు మద్దతుగా భారీ ఎత్తున కార్యకర్తలు తరలిరావాలి

- నార్సింగి మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి

**నార్సింగి, జూన్ 10 ప్రభాతవార్త :**

బుధవారం కాళేశ్వరం కమీషన్ ముందు హాజరవుతున్న బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నార్సింగి మున్సిపల్ నుంచి నేతలు, కార్యకర్తలు బిఆర్‌కే భవన్ వద్దకు పెద్ద ఎత్తున తరళి రావాలని అధ్యక్షులు కే.విష్ణువర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పేరు ఎత్తేందుకే భయపడే రోజుల్లో, పిడికెడు మందితో టిఆర్ఎస్‌ను స్థాపించి 14. ఏళ్లపాటు ఉదృతంగా ఉద్యమాన్ని నడిపారని, వలస పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారన్నారు. చావు నోట్లో తలపెట్టి కేంద్రంతో తెలంగాణ ప్రకటన చేయించిన నేత కేసీఆర్ అని తెలిపారు. దేశంలోని అన్ని పార్టీల నేతలను ఒప్పించి, తెలంగాణ రాష్ట్రంను సాధించుకు వచ్చారని, పదేళ్లపాటు తెలంగాణ సీఎంగా పని చేసి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపాదికన కట్టించి కోటి ఎకరాలకు నీటిని సరఫరా చేయించారన్నారు. ఇంతటి ఘనతను సాధించిన కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలతో విచారణకు పిలువడం అవమానకరమన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ మొత్తం అండగా నిలబడాల్సిన అవసరం ఉందని విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

### రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..



శ్రీ రేణుక అమ్మవారి అభిషేకం, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహిళలు

**పేట్ బషీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త**

జీడిమెట్ల డివిజన్ వైష్ణవి ఎంక్లేవ్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. ఈనెల 21 శనివారం పూజలతో ప్రారంభమై, 22 ఆదివారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ కమిటీ తీర్మానం చేశారు. ఈ రెండు రోజులపాటు జరిగే ఏర్పాట్లపై కమిటీని ఎంపిక చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేష్ గౌడ్, చంద్రశేఖర్, రాకేష్ కుమార్, భాగ్యలత, అనురాధ, రాధిక, గీతా సింగ్, హరిని, అవని, సంగీత, రేఖ, సునీత, గాయత్రి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ భజనలు పద్యాలు భగవద్గీతశ్లోకాలు నేర్చుకునే వారుండడం అదృష్టమే

-కళారత్న సురభి ఆర్.వేణుగోపాల్‌రావు

**రవీంద్రభారతి, జూన్ 10 ప్రభాతవార్త :** నేటితరానికి రామాయణం, భారతం భాగవతం, చక్రవర్తులు, చరిత్ర అంటే ఏమిటో తెలియని కనుమరుగై పోతున్న తరుణంలో కేవలం శాస్త్రీయ నృత్యాలేకాక భజనలు, పద్యాలు, భగవద్గీత శ్లోకాలు చిన్నారులకు నేర్పించడం అమోఘం హర్షదాయకమని గురువులను అభినందించిన కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారస్వీకర్త, కళారత్న సురభి ఆర్.వేణుగోపాల్‌రావు శివానందలహరి సంస్థ గురువు కె.యశశ్రీ అద్భుతమైన శాస్త్రీయ నృత్యశిక్షణ శ్రమ వారి శిష్యుల్లో ప్రస్ఫుటమౌతుందని, చిన్నపిల్లలకు శిక్షణ ఇవ్వడం కష్టతరం కత్తిమీద సాములాంటిదని అన్నారు. ఇలాంటివి పిల్లలకు చెప్పే గురువులు నేర్చుకునే పిల్లలున్నారా అనిపిస్తుందని, ఈరోజుల్లో నేర్పించే మంచి గురువులు, శ్రద్ధగా అభ్యసించే శిష్యులు వారిని ప్రోత్సహించే తల్లిదండ్రులు దొరకడం కూడా చాలా కష్టం... అదృష్టమని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను, సంప్రదాయాన్ని కొనసాగిస్తే మన కళలు ముందుతరాలకు తెలియడంతోపాటు నాలుగుకాలాలపాటు జీవిస్తాయని, మంచిరోజులొస్తాయని ఆకాంక్షించారు. ఇవన్నీ కనుమరుగు కాకుండా కాపాడాలని అందరినీ కోరారు. ప్రముఖ అకాడమీ ఆఫ్ డాన్స్, మ్యూజిక్, ఫైన్ఆర్ట్స్ సంస్థ శివానందలహరి విద్యార్థులను అత్యుత్తమ కళాకారులుగా తీర్చిదిద్ది భారతీయ కళాసంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడంలో అందెవేసిన చెయ్యని కొని



సభలో ప్రసంగిస్తున్న వేణుగోపాల్‌రావు, జపమాలరాణి, శ్యామల, శ్రీనివాస్, శ్రీధర్, వివేకానందం, జయశ్రీ తదితర అతిథులు

యాడుతూ సంస్థ గురువుల కళాసేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాకారులు తమ శాస్త్రీయ నృత్యప్రదర్శనలను ముందుగా గణేశ భజనతో ప్రారంభించి పుష్పాంజలి నృత్యం, ముకుంద ముకుంద, సరస్వతీదేవి స్తుతిగీతం, నటేషకౌత్వం, జతిస్వరం, భగవద్గీత శ్లోకాలు, స్వాగతం కృష్ణా, తిల్లానా తదితర అంశాలను, చివరిగా మంగళం అద్భుతంగా ప్రదర్శించి విచ్చేసిన అశేషప్రేక్షకుల, కళాప్రియులను మైమరపించి శుభాశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర సంగీత నాటకఅకాడమీ అవార్డుగ్రహీత సురభి ఆర్.వేణుగోపాల్ రావు, గౌరవ అతిథులు డా. ఎం.జపమాలరాణి, గురు శ్యామల శ్రీనివాస్, కె.జయశ్రీ, సంస్థ అధ్యక్షుడు బి.వివేకానంద(రాజు), బి.జ్యోతి, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులతో కలిసి విద్యార్థులకు శాస్త్రీయ నృత్యపరీక్షల ధృవపత్రాలను, జ్ఞాపికలను ప్రదానం చేసి శుభాశీస్సులు అందజేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ వేగంగా అభివృద్ధి : ప్రకాశ్‌గౌడ్

- అభివృద్ధికి ఆకర్షితురాలై కాంగ్రెస్‌లో చేరిన సినీనటి మధుకృష్ణ

**నార్సింగి, జూన్ 10 ప్రభాతవార్త :**

సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మణికొండ ప్రాంతంలో నివాసముంటున్న ప్రముఖ సినీనటి మధుకృష్ణ తన అనుచరగణంతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధుకృష్ణకు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిన ఏకైక సర్కారు తెలంగాణ అని స్పష్టం చేశారు. రైతులు, యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు ఇలా అన్ని రంగాల వారికి లబ్ధి చేకూరే సంక్షేమ పతకాలు సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని వ్యవస్థలను గాడిన పెట్టి, అభివృద్ధి-సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏడాదిన్నర పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున మేధావులు, ఇతర పార్టీల నాయకులు, సినీ ప్రముఖులు, యువకులు చేరుతున్నారన్నారు. అనంతరం సినీనటి మధుకృష్ణ మాట్లాడుతూ తెలంగాణతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే నేను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. వరుసగా నాలుగు మార్లు ప్రకాశ్‌గౌడ్ ఎమ్మెల్యేగా గెలుపొందారంటే దానికి వెనుకాల ఆయన చేస్తున్న అభివృద్ధి దాగుందన్నారు. నాకు ఏ బాధ్యత ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి అహర్నిషలు కష్టపడుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్, మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పురుషోత్తం, శైలజ, మైనార్టీ అధ్యక్షుడు హాజీ, సీనియర్ నేత శ్రీరాములు, శ్రావణ్, గంగాధర్, బాల్‌రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సినీనటి మధుకృష్ణ దృశ్యం.

## ప్రజా సమస్యల పరిష్కారంలో సంక్షేమ సంఘాలు ముందుండాలి




వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో తులసీ నగర్ అధ్యక్షునిగా ఎన్నికైన అంకిత్‌ను అభినందిస్తున్న కార్పోరేటర్ సబీహా గౌసుద్దీన్

**యూసుఫ్‌గూడ, జూన్ 10, ప్రభాతవార్త :**

ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండేలా సంక్షేమ సంఘం నాయకుడు కృషి చేయాలని అల్లాపూర్ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. డివిజన్ పరిధిలోని తులసీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఇటీవల జరుగగా నూతనంగా ఎన్నికైనా ఠాగూర్ అంకిత్ సింగ్ అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమె వారిని ప్రత్యేకంగా అభినందించారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, పాండు యాదవ్, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, సి.బ్రహ్మ, మల్లికార్జున్, రవిందర్‌రెడ్డి, శ్రీకాంత్, దామోదర్, కిషన్ సింగ్, దశరథ్‌సింగ్, సుమలత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

### బిసిల రాజ్యాధికారమే తమ లక్ష్యం : మణిమంజరి



పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి

**చిక్కడపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:**

బీసీలకు రాజ్యాధికారం వచ్చేవరకు బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి స్పష్టం చేశారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో జరుగుతున్న బీసీల ఉద్యమాన్ని మరింత ఉదృతం చేయడంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలో రెయిన్బో హోమ్ లో పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేయడంతో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు తారకేశ్వరి, గౌతమి, సంధ్య రాణి, విజయలక్ష్మి, సరిత, వరలక్ష్మి, పద్మ జ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా అల్లం భాస్కర్

**చార్మినార్, జూన్ 10 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీ గౌలిపుర డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లం భాస్కర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా, టిపిసి కార్యదర్శిగా, టిపిసిసి సంయుక్త కార్యదర్శితో పలు పదవులను అల్లం భాస్కర్ నిర్వహించారు. కాగా టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు అల్లం భాస్కర్ పార్టీ అధిష్టానంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా పాతనగరానికి చెందిన కొప్పుల ప్రవీణ్ కుమార్, షమీమ్ ఆగా టిపిసిసి ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు. పాతబస్తీకి చెందిన ముగ్గురిని టిపిసిసి ప్రధాన కార్యదర్శులుగా పార్టీ అధిష్టానం నియమించింది,

## తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా బండి రమేష్

-అభినందనలు తెలియజేసిన విశాల్ సుధాం




బండి రమేష్‌ను అభినందిస్తున్న విశాల్ సుధాం తదితరులు

**బేగంపేట జూన్ 10 ప్రభాతవార్త:**

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన బండి రమేష్‌ను సనత్ నగర్ నియోజకవర్గం బేగంపేట డివిజన్ నాయకులు విశాల్ సుధాం ఆధ్వర్యంలో మంగళ వారం కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశాల్ సుధాం బండి రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి తెలంగాణా తల్లి విగ్రహాన్ని బహుకరించారు. బండి రమేష్‌ను కలిసి అభినందించిన వారిలో విశాల్ సుధాం తో పాటు బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.రమాదేవి, అరుణ్ గౌడ్, వి. చిరంజీవి, బాలా, పర్వేజ్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు "ప్రమాద బీమా" హర్షణీయం

-తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జెఎసి



భట్టికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సాయిబాబా, రత్నాకర్‌రావు, సదానందం, శ్యామ్‌మనోహర్, ఈశ్వర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు కోటిరూపాయల ప్రమాద భీమాపథకం పెట్టడం హర్షణీయమని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు మంగళవారం ప్రజా భవన్‌లో డిప్యూటీ సిఎం, విద్యుత్ మంత్రి భట్టి విక్రమార్కను జేఏసీ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది .ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ టిజి ట్రాన్స్‌కో, టిజి జెన్‌కో విద్యుత్ ఉద్యోగులకు కోటిరూపాయాల ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తూ బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం హర్షణీయమన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి భట్టివిక్రమార్కకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈసందర్బంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ నేతలు సాయిబాబా, రత్నాకర్ రావు, సదానందం, శ్యామ్ మనోహర్, ఈశ్వర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్, నారాయణ, అనిల్, నాగరాజ్, తులసి నాగరాణి, పీవీ రావు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## జంతువులపై హింసను నిలువరించాలి

-పెట్ ఇండియా ప్రతినిధి డాక్టర్ అంజనా అగర్వాల్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జంతువులపై జరుగుతున్న హింసను నిలువరించాలని శాస్త్రవేత్త, పరిశోధన విధాన సలహాదారు (పెటా ఇండియా ప్రతినిధి)డాక్టర్ అంజనా అగర్వాల్ కోరారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొత్త బ్రీడ్ తయారు చేసేందుకు కొందరు జంతువులపై హింసాపూరితమైన చర్యలకు పాల్పడుతున్నారని ఫలితంగా పెద్ద సంఖ్యలో అవి మృత్యువాత పడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఓ బయోసైన్స్ ల్యాబ్‌లో నిర్వహకులు వికృత చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. స్టెరాయిడ్స్ లాంటివి వాడుతూ వాటి ప్రాణాలను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త మందులను ఆమాయక జంతువులపై విచ్చలవిడిగా ప్రయోగిస్తున్నారని, అడవుల నుంచి అక్రమంగా కోతులను తీసుకువచ్చి వాటిపై ప్రయోగాలు జరుపుతున్నారని మండిపడ్డారు. దీనిపై ఇప్పటికే కమిటీ ఫర్ కంట్రోల్ అండ్ సస్పిషియస్ ఫర్ ఎక్స్పరిమెంటేషన్ ఆన్ ఎనిమల్స్ (సీసీఎస్ఈఏ), సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్ సీ వో), నేషనల్ గుడ్ ల్యాబరేటరీ ప్రాక్టీస్ కంప్లియన్స్ మానిటరింగ్ అథారిటీ (ఎన్ జీసీఎంఏ) లకు ఫిర్యాదు చేశామని తెలిపారు. తక్షణమే సదరు బయోసైన్స్ ల్యాబ్ లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# భాగ్యనగరంలో మొదలైన బోనాల సందడి

## -26న గోల్కొండలో తొలి బోనం



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** మరికొన్ని రోజుల్లో ఆషాఢ మాసం రానుంది. తెలుగింటి ఆడబడుచులు జరుపుకునే ఘనమైన పండగ బోనాలు పండగ. ఆషాడం మాసం వస్తుందంటే చాలు భాగ్యనగరంలో బోనాల సందడి మొదలవుతుంది. వర్షాకాలం ప్రారంభంలో ఎటువంటి సీజనల్ వ్యాధులు రాకుండా.. ప్రజలు సుఖ శాంతులతో జీవించాలంటూ అమ్మవారిని వేడుకుంటూ బోనం సమర్పించే పండగ. గోల్కొండ కోటలో అమ్మవారికి బోనాలు సమర్పించడంతో మొదలయ్యే ఈ వేడుకలు ఆషాడం మాసంలోని ఆదివారం అంగరంరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ వేడుకల కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. ఈ నేపద్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి మంగళవారం సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు పలు సూచనలు చేశారు. జంట నగరాల్లోని మొత్తం 28 టెంపుల్స్ లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు సూచించారు. గత సంవత్సరం పొన్నం ప్రభాకర్ గారికే ఇబ్బంది వచ్చింది. ఈసారి అలాంటి సన్నివేశం మళ్ళీ రిపీట్ కావొద్దని అధికారులకి సూచిస్తున్నా అని అన్నారు మంత్రి కొండా సురేఖ. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని..మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు.

## పెంచిన బస్‌పాస్ ఛార్జీలను తగ్గించాలంటూ బస్ భవన్ వద్ద ధర్నా

-బస్‌భవన్ గేట్లు ఎక్కి లోనికి వెళ్లేందుకు యత్నం
-నేతలను అరెస్టు చేసిన చిక్కడపల్లి పోలీసులు



ఆర్టీసి బస్‌భవన్ ప్రధానగేట్లు దూకి లోనికి వెళ్లేందుకు యత్నిస్తున్న బిఆర్ఎస్వీ నేతలు

**చిక్కడపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:** పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. బస్సు సర్వీసులను పెంచమంటే బస్సు చార్జీలను పెంచి ప్రభుత్వం విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతుందని అన్నారు. ఆర్టీసీ పెంచిన బస్ పాసు ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం బస్సు పాస్ చార్జీలను పెంచి సామాన్య విద్యార్థులను చదువులకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాసుల ఛార్జీలపై 20శాతం పెంచి దోచుకోవాలనుకోవడం సిగ్గు చేటని అన్నారు. తల్లులకు ఉచితమని పిల్లల నుండి పాసు ఛార్జిల పేరిట వసూలు చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పెద్ద మోసమని, పెంచిన పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేనిచో లేని యోడల బీఆర్ఎస్వీ పెద్ద ఎత్తున యుద్ధం చేయక తప్పదని హెచ్చరించారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, పడాల సతీష్, జంగయ్య, కాటం శివ, రాజేష్ నాయక్, నర్సింగ్, మహిపాల్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేంద్ర రావు, అవినాష్, రాహుల్, అద్వైత్ రెడ్డి, ప్రశాంత్, కిరణ్, విశాల్, నితీష్ ,రెహమాత్, సాయితేజ రావు, పవన్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## బేగంపేట్ ప్రకాశ్ నగర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన




నాలాను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

**బేగంపేట జూన్ 10 ప్రభాతవార్త:** బేగంపేట ప్రకాశం నగర్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ప్రకాశం నగర్ నాలా పరివాహక ప్రాంతాలను అయన సందర్శించారు. అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలాను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ నాలా కుచించుకుపోవడంతో వెంటనే నాలా విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా నాలా విస్తరణకు సంబంధించి కొలతలను తీసుకున్న హైడ్రాధికారులు నాలా విస్తరణ పెంచి ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. బేగంపేట ప్రధాన రహదారిపై ఉన్న ఓ రెస్టారెంట్‌లో నాలా కుచించుకుపోయి చెత్తాచెదారం నిలవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లకపోవడంతో రహదారులపై కాలనీలోకి వర్షపు నీరు చేరుకున్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. కుచించకపోయిన నాలాను విస్తరణ చేసి అందులో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. హైడ్రా కమిషనర్‌తో పాటు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు జీహెచ్ఎంసి, జలమండలి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కా ప్లాన్‌తోనే డబుల్ మర్డర్

-డ్రైవరే హంతకుడు
-తనను తొలగించడం వల్లే వృద్ధ దంపతుల హత్య
-వివరాలు వెల్లడించిన డిసిపి సిహెచ్ శ్రీనివాస్



వివరాలు వెల్లడిస్తున్న డిసిపి సిహెచ్ శ్రీనివాస్

**అత్తాపూర్ జూన్10,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని జన చైతన్య ఫేస్-2లో సంచలనం సృష్టించిన డబుల్ మర్డర్ కేసును పోలీసులు ఛేదించి డ్రైవరే హతంకుడని తెల్చారు.మంగళవారం రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో అడిషనల్ డిసిపి కె.శ్రీనివాస్ రావు,ఎసిపి శ్రీనివాస్ ,సిఐ క్యాస్ట్రోలతో కలిసి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు....నగరంలోని రెడ్‌హిల్స్ ప్రాంతంలో వృద్ధ దంపతులు షేక్ అబుల్లా (70) రిటైర్డ్ బ్యాక్ ఉద్యోగి, రఫా యి రిజ్వానా (65) రిటైర్డ్ లేక్చరర్ నివాసం ఉండేవారని ఆ సమయంలో వీరి వద్ద మెదక్ జిల్లా సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ షకీల్ సల్మాన్ డ్రైవర్‌గా రెండు సంవత్సరాలు పనిచేశాడని 8 నెలల క్రితం అతనిని తొలగించాడంతో ఆ వ్యక్తి నిరుద్యోగిగా మారడమే కాకుండా అవమానంగా భావించి దంపతులపై పగా పెంచుకున్నాడు.ఈ క్రమంలో డ్రైవర్ మహమ్మద్ షకీల్ సల్మాన్ పక్కా ప్లాన్ రచించాడు.తన స్నేహితుడు ఎ2 మహ్మద్ ముజీబుద్దీన్‌కు ఎ1 రూ.37వేలు ఇవ్వాల్సి ఉండగా తనకు అమౌంట్ ఇప్పిస్తానని అతని కూడా వెంట తీసుకొచ్చి ఈనెల 4వ తేదిన రెడ్ హిల్స్‌లోని మృతుడి నివాసాన్ని సందర్శించారు.వారు ఉప్పర్‌పల్లి జనచైతన్య కాలనీ ఫేజ్-2కు షీఫ్ట్ అయినట్లు తెలుసుకొని 5వ తేదిన జనచైతన్య కాలనీ అర్బిజ్ రెసిడేన్సీకి వెళ్లి వారు నివాసం ఉంటున్నట్లు నిర్ధారించుకొని మహమ్మద్ షకీల్ సల్మాన్ (33) బుర్ఖా ధరించి, మహ్మద్ ముజీబుద్దీన్ (25) ముసుగు ధరించి అపార్టమెంట్ వాచ్‌మెన్ రాజేష్ థాపాను సంప్రదించి మాజీ వాచ్‌మె న్ అయిన అలీ తమను కలవడానికి వచ్చాడని హత్యగురైన దంపతులకు తెలియజేయమని నిందితులు అడిగారు ఆ సాకుతో లోపలికి ప్రవేశించారు. ఇంట్లోకి వెళ్లిన తరువాత ఎ1 మహమ్మద్ షకీల్ సల్మాన్ తన వెంట తేచ్చుకున్న కత్తిని తీసి దంపతులు షేక్ అబ్దుల్లా,రఫాయి రిజ్వానాను అతికిరాత కంగా పొడిచి చంపాడని అది చూసిన ఏ2 అక్కడి నుండి పరారు అయ్యాడని తెలిపారు.అనంతరం వారు మృతి చెందారని నిర్ధారించుకున్న నిందితుడు ఎ1 అక్కడి నుండి పారిపోయే ముందు రూ.600 దొంగిలిచాడని తెలిపారు.నిందితులు ఎ1 మహమ్మద్ షకిల్ సల్మాన్ (33),ఎ 2 మమ్మద్ ముజీబుద్దీన్ (25)లను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కత్తి,రెండు సెల్‌పోన్లు,ఒక స్కూటీ ,బురఖా,బూట్లు,బ్లాక్ బ్యాక్‌లను స్వాదీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు వెల్లడించారు.ఈ కేసును రాజేంద్రనగర్ డివిజన్ లా, ఆర్డర్ బృందంతో సిసిఎస్ ,ఎస్‌ఓటి బృందాల విజయవంతంగా చేధించారని వారి పనితీరును డిసిపి అభినందించారు.గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించడానికి ముందు ఎల్లప్పుడూ గుర్తింపును నిర్ధారించాలని తలుపు వద్ద ఎవ్వరు ఉన్నారో తనిఖీ చేయాలని పిపోల్స్,ఇంటర్‌కామ్‌లు లేదా భద్రాత కెమెరాలను ఉపయోగించాలని .డ్రైవర్లను నియమించుకునేటప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.

## ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ఇన్‌చార్జీల నియామకం

**నిజాంపేట్, జూన్ 10, ప్రభాతవార్త**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అత్యవసర సర్కులర్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఆర్.పి.ఎస్., అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణంలో భాగంగా మంగళవారం జిల్లాలోని అన్ని మండలాలకు ఇంఛార్జులను నియమించడం జరిగింది. కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ ఎన్. వై.అశోక్ మాదిగ, కో ఇంచార్జ్ ఇస్రం రమేష్ బాబు మాది గ, కాప్రా ఇంచార్జ్ కేశపగా రాంచందర్ మాదిగ, కో ఇంచా ర్జ్ నాగిళ్ల రాజ్ కుమార్, కొత్త నరేష్, మేడ్చల్ ఇంచార్జ్ ఎర్రోళ్ల బాల నర్సింహ, కో ఇంచార్జ్ కృష్ణ, ఘట్కేసర్ ఇంచార్జ్ పంగ ప్రణయ్, కో ఇంచార్జ్ నరేందర్ బొల్లారం, కీసర ఇంచార్జ్ ఏనూతుల నగేష్, కో ఇంచార్జ్ కొయ్యడ వెంకటేష్, శామీర్పేట్ ఇంచార్జ్ డబిల్పురం పరశురామ్, కో ఇంచార్జ్ శివ కుమార్, ముడిచింతల పల్లి ఇంచార్జ్ బుడిగె జగన్, కో ఇంచార్జ్ శేఖర్, కూకట్పల్లి ఇంచార్జ్ సిల్వేరు శ్రీని వాస్, కో ఇంచార్జ్ డోలక్ నర్సింగ్రావు, బాచుపల్లి ఇంచార్జ్ ముత్యపగా శ్రీనివాస్, దుండిగల్ ఇంచార్జ్ మేడా సంజీవ, ఉప్పల్ ఇంచార్జ్ నాగులపల్లి కేశవ్, కో ఇంచార్జ్ కోరిపాక అంజి, కో ఇంచార్జ్ యాక స్వామి, బాలానగర్ ఇంచార్జ్ రస మళ్ల యాదగిరి, కో ఇంచార్జ్ సలోమి, మేడిపల్లి ఇంచార్జ్ బండారి సాయి, కో ఇంచార్జ్ మైసగాళ్ళ శివ, మల్కాజిగిరి ఇంచార్జ్ బచ్చలికూర స్వామి, కో ఇంచార్జ్ ప్రసాద్, ఆల్వాల్ ఇంచార్జ్ బత్తిని శివ, మేడ్చల్ జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, మేడ్చల్ జిల్లా ఎం. ఆర్.పి.ఎస్ కో ఇంచార్జ్ ముంద్రాతి అరుణ్ మాదిగ, మేడ్చ ల్ జిల్లా ఎం.ఎస్.పి అధ్యక్షులు కేశాపగా రాంచందర్ మా దిగ, మేడ్చల్ జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు పంగ ప్రణ య్ మాదిగలను నియమించారు.

## రైల్ నిలయం అంబేద్కర్ నగర్ అభివృద్ధికి కృషి

**కంటోన్మెంట్, జూన్ 10 ప్రభాతవార్త:** మోండా డివిజన్ రైల్ నిలయం అంబే ద్కర్ నగర్‌లో మంగళవారం కార్పోరేట ర్ కొంతం దీపిక పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో నెలకొన్న ప్రజా సమస్యలు ఆమె దృష్టికి తెచ్చారు. సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న ఇండ్లు లేని నిరుపేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసి 2బిహెచ్‌కె ఇండ్లు నిర్మించి ఇవ్వాలని స్థానికులు అమె దృష్టికి తెచ్చారు. ఎంపీ ఈటెల రాజేందర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిల దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

# సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

-అత్తాపూర్‌లో పర్యటించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్
-కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం



**అత్తాపూర్ జూన్ 10,ప్రభాతవార్త :** లక్ష్మీనగర్ కాలనీ సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జోనల్ కమీషనర్ వెంకన్న తో కలిసి కమీషనర్ అత్తాపూర్ లక్ష్మీనగర్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కమీషనర్‌ను కోరారు.కాలనీలో ముఖ్యంగా దోమల సమస్య, మెయిన్ రోడ్డు నుండి కాలనీ వరకు రోడ్డు వెడల్పు, కాలనీ చుట్టూ ఉన్న మూసి పరివాహక స్థలంలో ప్రైవేటు వ్యక్తులు భవన నిర్మాణ వ్యర్థాలు డంపు చేస్తున్నారని, అందువలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ ప్రతినిధులు కమిషనర్ కు వివరించడం తో అక్కడున్న జోనల్, డిప్యూటీ కమీషనర్ లను ఆదేశిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దోమల నివారణకు ఎంటమాలజి విభాగం ద్వారా చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. అదే విధంగా సి అండ్ డి డంప్ ను నివారణకు విజిలెన్స్ అధికారుల తో చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమంగా డంప్ చేయకుండా వాహనాల పై కేసు పెట్టి చర్యలు తీసుకుంటామని కమీషనర్ వారికి వివరించారు. వీధి దీపాల సమస్య త్వరలో తీర్చడానికి చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ వివరించారు. ఇట్టి సమస్య శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు కమిషనర్ వివరించారు. సింగిల్ ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని కమీషనర్ కోరారు. అందుకు వీధి వ్యాపారులు షాపు యజమానులు సింగిల్ ప్లాస్టిక్ వాడకం పై కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండి నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరి పై బాధ్యత ఉందని, వీధి కుక్కల బెడదను అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఆర్ డబ్లు ఏ సభ్యులు కూడా పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్యంగా మూసి రివర్ బెడ్ లో రాత్రి సమయంలో భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త, ఆహార వ్యర్థాలు అక్రమంగా డంప్ చేస్తున్నారని వాటిని నియంత్రణ చేయకపోతే వర్షా కాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కమిషనర్ ను కాలనీ ప్రతినిధులు కోరారు. కమీషనర్ వెంట జోనల్ కమీషనర్ వెంకన్న, డిప్యూటీ కమీషనర్ రవి కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల్లో సీవరేజ్ టన్నెలింగ్ ప్రాజెక్టు పూర్తిచేయాలి

-ఇప్పటికే 92శాతం పనులు పూర్తి
-4,5,6 డివిజన్‌లోని మురుగు సమస్యకు పరిష్కారం
-ఎస్‌టిపికి మళ్లించి శుద్ధిచేయనున్న జలమండలి
-ప్రాజెక్టు పనులను సందర్శించిన ఎండి అశోక్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త**

సివరేజ్ టన్నెలింగ్ ప్రాజెక్టు వివిధ ప్రాంతాల్లో నిర్మాణదశలో ఉన్న పనులను జలమండలి ఎండి అశోక్‌రెడ్డి సందర్శించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం నుంచి నింబోలి అడ్డా వరకు ట్రెంచ్ లెస్ టెక్నాలజీతో నిర్మిస్తున్న సివర్ ట్రంక్ మెయిన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా కింగ్‌కోఠి కాచిగూడ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులలో వేగంపెంచి 40 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అవసరమైతే రెండు షిఫ్టుల్లో పనులు చేపట్టాలని అన్నారు. కాగా, కింగ్‌కోఠి వద్ద 35 మీటర్ల విస్తరణ పూర్తి అయ్యిందని, మ్యాన్‌హోల్ నిర్మాణం చేపడుతామని అధికారులు వివరించగా ఏకకాలంలో పనులు చేపట్టి 40 రోజుల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాచిగూడ వద్ద 200 మీటర్ల మేరకు చేపట్టిన పైపు విస్తరణ పనులు పూర్తికాగా, ఇక్కడి రెండు ప్రాంతాలలో రెండు వారాల్లో మ్యాన్‌హుళ్లను పూర్తిచేయాలని అన్నారు.అనంతరం కాచిగూడ చౌరాస్తానుంచి కాచిగూడ రైల్వేస్టేషన్ వరకు రోడ్డు అంతర్భాగంలో నిర్మించిన ట్రంక్ మెయిన్ మ్యాన్‌హోళ్లపై సిసిరోడ్డు, రోడ్డు డివైడర్‌లు నిర్మించడంతో వాటి గుర్తింపు కష్టతరంగా మారిందని అధికారులు ఎండికి నివేదించారు. దీంతో కాచిగూడ నుంచి రైల్వేస్టేషన్ వరకు అధికారులతో కలిసి పర్యటించారు. సమీపంలోని షాపు యజమానులతో మ్యాన్‌హోళ్ల వివరాలను అడిగి, ఏయే ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల నిర్మాణం జరిగిందో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించారు. తీసుకున్న సమాచారంతో మ్యాన్‌హోళ్లను గుర్తించి డీసిల్టింగ్ పనులు చేపట్టి అంబర్‌పేట్ ఎస్‌టిపి అనుసంధానం చేయాలని అధికారులకు ఎండి ఆదేశించారు. బషీర్ బాగ్ వద్ద మిగిలిన 200 మీటర్ల టన్నెలింగ్ పనులు ఆగష్టులో మొదలుపెట్టాలని ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి సూచించారు.పనులు జరిగే సమయంలో రక్షణ చర్యలు పాటించాలని, వర్షాకాలం నేపథ్యంలో పనులు జరిగే ప్రాంతంలో బారికేడ్‌లు ఉండేలాగా చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు జిఎం కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**సివరేజ్ టన్నెలింగ్ ప్రాజెక్టు(సివర్ ట్రంక్ మెయిన్) స్వరూపం:**

జలమండలి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం నుంచి నింబోలి అడ్డా వరకు నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టులో రాజ్‌భవన్.. సచివాలయం నుంచి అబిడ్స్, హిమాయత్ నగర్, నారాయణ గూడ, బర్కత్‌పుర, బాగ్ లింగంపల్లి ప్రాంతాల్లోని మురుగు నీటిని నాలాలో కలవకుండా అంబర్ పేట్ ఎస్‌టిపికి మళ్లించడానికి దాదాపు 5 కిలోమీటర్ల 1800 ఎంఎమ్ దయా భారీ పైప్ లైన్ నిర్మించాలని ప్రణాళికలు రచించింది. ఈ పైప్ లైన్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం నుంచి నింబోలి అడ్డా అక్కడి నుంచి అంబర్‌పేట్ వరకు పైప్ లైన్ విస్తరణ పనులకు పూనుకుంది. కాగా రద్దీగా ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ఈ పైప్ లైన్ అండర్ గ్రౌండ్ టన్నెలింగ్ ద్వారా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. అలా 2007 అండర్ గ్రౌండ్ టన్నెలింగ్ పనులు ప్రారంభించి ఇప్పటివరకు 4.4 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ పనులు పూర్తి చేసింది. అయితే చాలా ప్రాంతాల్లో భూగర్భంలో పరుపు బండ తేలడంతో టన్నెలింగ్ పనులు ముందుకు సాగక ఆలస్యం కావడంతో ప్రాజెక్ట్ వ్యయం పెరిగి సదరు ఏజెన్సీ అలాగే వదిలేసింది.. ఈ ప్రాజెక్టు మిగిలిన 0.35 కిలోమీటర్లు పూర్తి చేస్తే జలమండలి ఓ అండ్ ఎం 4, 5, 6 ప్రాంతాల్లోని రాజ్ భవన్, సచివాలయం, అబిడ్స్, హిమాయత్ నగర్, నారాయణ గూడ, బర్కత్ పుర, బాగ్ లింగంపల్లి తదితర మురుగును నాలాకు చేరకుండా అంబర్ పేట్ ఎస్‌టిపికి మళ్లించి శుద్ధి చేసే వెసులుబాటు ఉంటుంది. అలాగే మురుగు పొంగి రోడ్లపైకి రాకుండా కట్టడి చెయ్యవచ్చు. అలాగే తరుచూ ఎంసిసికి వచ్చే సివరేజ్ ఫిర్యాదులూ తగ్గే అవకాశం ఉంది.

# విశేష అలంకరణలో బల్కంపేట ఎల్లమ్మ



వివిధ రకాల ఫలాలు,పుష్పలతో దర్శన మిచ్చిన బల్కంపేట ఎల్లమ్మ

**సంజీవరెడ్డి నగర్,జూన్ 10 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్మమ్మ పోచమ్మ దేవస్థానంలోని మూల వీరాట్ అమ్మవారిని మంగళవారం సందర్భంగా వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో ఆలయ ప్రధాన అర్చకులు అనీల్ కుమార్ అలంకరించారు. ఆలయ ఈఓ కృష్ణ, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్‌లు అమ్మ వారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకున్నారు.

## హోరాహోరీగా సాగుతున్న మాన్‌సూన్ రెగట్టా పోటీలు



హుస్సేన్‌సాగర్‌లో సెయిలింగ్ పోటీల దృశ్యం

**హైదరాబాద్,జూన్ 10,ప్రభాతవార్త:** హుస్సేన్ సాగర్ మరోసారి జాతీయ స్థాయి సెయిలింగ్ పోటీలతో కళకళలాడు తోంది. యాటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్ హోరాహోరీగా సాగుతోంది. పలు విభాగాల్లో తెలంగాణ, తమిళనాడు క్రీడాకారులు రెండో రోజు, మంగళవారం కూడా తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. సబ్‌జూనియర్ బాలికల విభాగంలో తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవగా, తెలంగాణ అమ్మాయి లాహిరి కొమరవెల్లి రెండో స్థానంలో కొనసాగుతోంది. సబ్‌జూనియర్ బాలుర విభాగంలో తమిళనాడుకు చెందిన కృష్ణ వీఆర్, స్థానిక క్రీడాకారుడు రిజ్వాన్ మహమ్మద్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఐదో రేసులో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన కృష్ణ.. రిజ్వాన్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మరో తెలంగాణ కుర్రాడు రవి నాయక్ పల్యా మూడో స్థానంలో ఉన్నాడు. అండర్ 18 లేజర్ బాలికల్లో ఆలియా సబ్రీన్ (తమిళనాడు) రెండు రేసుల్లో విజయం సాధించి, కేవలం 5 నెట్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. అండర్ 18 లేజర్ బాలుర విభాగంలో శరణ్య జాదవ్ (గోవా) డబుల్ పెనాల్టీ కారణంగా ఒక రేసు నుంచి తప్పుకున్నప్పటికీ మరో రేసులో గెలిచి తన ఆధిక్యాన్ని పదిలపరుచుకున్నాడు. అండర్ 19 మిక్స్‌డ్ డబుల్స్ ఈ విభాగంలో తమిళనాడుకు చెందిన తనుజ- శ్రవణ్ జంట అగ్రస్థానంలో ఉండగా, దీక్షిత- గణేష్ (తమిళనాడు) రెండో స్థానంలో ఉన్నారు.బిగినర్స్ లైట్ ఫ్లీట్ ఓవరాల్ ఛాంపియన్ గ్రేసీ..పోటీల్లో పాల్గొంటున్న అత్యంత చిన్న వయస్కులైన సెయిలర్ల (బిగినర్స్ లైట్ ఫ్లీట్) కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి కె. శిల్పవల్లి తన స్ఫూర్తిదాయక ప్రసంగంతో చిన్నారులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో యాట్ క్లబ్ మాజీ చాంపియన్, ప్రస్తుతం తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న మహబూబీ తుంగర, చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో పాల్గొన్న తెలంగాణ ఏకైక సెయిలర్ ప్రీతి కొంగర పాల్గొన్నారు. కాగా, 10 ఏళ్ల లోపు చిన్నారుల కోసం నిర్వహించిన బిగినర్స్ లైట్ ఫ్లీట్ బాలికల విభాగంలో మహేంద్ర హిల్స్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌కు చెందిన అరెపల్లి గ్రేసీ, బాలుర విభాగంలో గౌతమ్ మోడల్ స్కూల్‌కు చెందిన కొండా సామాన్య విజేతలుగా నిలిచారు. 15 రేసుల్లో 10 గెలిచిన గ్రేసీ ఓవరాల్ చాంపియన్‌గా నిలవడం విశేషం.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ఎంఈఓ రాంరెడ్డి

**కొడంగల్,జూన్ 10ప్రభాతవార్త** :ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని ఎంఈఓ కె.రాంరెడ్డి అన్నారు.మంగళవారం కొడంగల్‌తోపాటు మండలంలోని రుద్రారం,చిట్లపల్లి తదితర గ్రామాలతోపాటుఅన్నిగ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,దుస్తులు,మధ్యాహ్న భోజనంలాంటిఎన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు .ప్రభుత్వ బడులలో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను విద్యార్థినీ,విద్యార్థులు పొందే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు,యూనిఫాం దుస్తులు ఇదివరకే పాఠశాలలకు పంపిచండం జరిగిందని,వాటిని ఈనెల12న విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

### పెంచిన బస్‌చార్జీలు, స్టూడెంట్స్ పాస్ చార్జీలు తగ్గించాలి

**కొడంగల్,జూన్ 10 ప్రభాతవార్త:** పెంచిన బస్‌చర్జీలు,స్టూడెంట్స్ పాస్ చార్జీలుతక్షణమేతగ్గించాలనిఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రఆర్టీసీ యాజమాన్యాం విద్యార్ధులు బస్ పాస్ చార్జీలను 20శాతంపెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.ఆర్టీసీ యాజమన్యం ఇప్పటికే చాలా రూట్లలో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదని,ఓపక్కా బస్సుల సంఖ్య పెంచి,ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో చార్జీలు,బస్ పాసులు పెంచే ఆలోచన చేయడం దుర్మార్గపు చర్య అన్నారు.తక్షణమే చార్జీల పెంపు ఆలోచన విరమించుకోవాలని లేకుంటే అన్ని డిపోల ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు వెనుకాడేది లేదన్నారు.

### దళితులకు చోటు కల్పించడం హర్షణీయం

**(నందిగామ జూన్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో నలుగురు దళితులకు చోటు కల్పించడం హర్షనీయమని, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం నందిగామలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీలకు ఒకే ఒక మంత్రి పదవి కేటాయించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో దళితులకు నాలుగు మంత్రి పదవి కేటాయించి దళితులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పార్టీ అధిష్టానానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఎస్సీలకు గుర్తింపు పదవులు కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతాయని పేర్కొన్నారు.

### బండరాయి పడి బాలిక మృతి

**పెద్దేముల్, జూన్ 10, ప్రభాతవార్త:** బండరాయి మీద పడి బాలిక మృతి చెందిన సంఘటన పెద్దేముల్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐప్రశాంత్‌వర్ధన్‌తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామ శివారులో మేకలు మేపడానికి రాధిక, ప్రియాంక, వైష్ణవి వెళ్ళారు.పొలములోఉన్న బండరాయిపై ఆడుకుంటు ప్రమాదవశాత్తు వైష్ణవి అనే అమ్మాయి గుంతలో పడగా రాయిదొర్లుకుంటువచ్చి వైష్టవిపై పడింది. గమనించిన గ్రామస్థులుజేసిబి సహాయంతో రాయిని తొలగించి వైష్ణవిని తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమ్మాయి మృతిచెందిందని వైద్యులు తెలిపారు. ఇట్టి సంఘటనలో రాధిక అనే అమ్మాయికి గాయాలయ్యాయి. మృతిచెందిన బాలిక తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. మృతిచెందిన వైష్ణవి ఉషానాయక్‌తాండాకు చెందిన అమ్మాయిగా గుర్తించారు.

### మంత్రిని కలిసిన మండల నేతలు..

**షాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరిని షాబాద్ మండలానికి చెందిన పలువురు నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సహచర మిత్రుడు మంత్రి పదవిని అలంకరించడం ఆనందంగాఉందని కొనియాడారు.అనంతరంశాలువాలు పూలమాలలతో సత్కరించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూములను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

**కొందుర్గు, ప్రభాతవార్త, జూన్10** : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను జీహెచ్ఎంసీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వై.రాము నాయక్ బృందం పరిశీలించారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ బృందాన్ని తహసీల్దార్ కె.రమేష్ కుమార్ కొందుర్గు శివారులోని సర్వే నెంబర్లు 150, 161లలో గల ప్రభుత్వ భూములను వారికి చూపించారు. ఇందుకు సంబంధించిన వివరాలను వారికి వివరించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది ు పాల్గొన్నారు.

### పండ్లతోటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలి

**శంకర్‌పల్లి,జూన్10,ప్రభాతవార్త:** పండ్ల తోటలను సాగు చేయాలనుకుంటున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంకటయ్య మంగళవారం కోరారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా జామ మామిడి మునగ డ్రాగన్ ఫ్రూట్ వంటి తోటలను సాగు చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులు తమ పూర్తి వివరాలను ఉపాధి హామీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు..

**దుద్యాల్, జూన్ 10, ప్రభాతవార్త:** భూభారతి రెవె న్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. చిల్ముల్ మైలారం, మంచన్ పల్లి గ్రామాల భూములకు సంబంధించిన దరఖాస్తుల ు రెవె న్యూ అధికారులు స్వీకరించారు. భూ రికార్డుల సవరణ, విస్తీర్ణంలో మార్పులు, సాదా బైనమాలు తదితర సమస్యలకు దరఖాస్తులు అందజేస్తే పరిష్కరిస్తామని నాయబ్ తహసిల్దార్ వీరేశ్ బాబు తెలిపారు. చిల్ముల్ మైలారం, మంచన్పల్లి గ్రామాలకు సంబంధించి 62 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆర్ఐ నవీన్, రెవె న్యా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్10,ప్రభాతవార్త:**సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉమాగౌరి అన్నారు.మంగళవారం జిల్లాలోని హబ్సిగూడలోని బస్తీ దవఖానాను ఆమే సందర్శించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత వైద్య అధికారికి,సిబ్బందికి సూచనలు ఇచ్చారు.దోమల వల్ల వ్యాపించే జ్వరాల నివారణకు జిహెచ్ఎంసి శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలుతీసుకోవాలనిఆదేశించారు. ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

### రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్, జూన్ 10, ప్రభాతవార్త : రెవెన్యూ సదస్సులకు సమస్యలతో వచ్చే రైతులకు అవగాహన కల్పించి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని అందుకు తగిన విదంగా ధరఖాస్తు ఫార్మాట్‌లో పొందుపర్చాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్‌లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సును మంగళవారం ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా ధరఖాస్తు ఫార్మాట్‌లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలుగకుండా అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో కొనసాగుతున్న ఈ సదస్సులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

### -పురపాలక పరిపాలన కమిషనర్, డైరెక్టర్ టి.కె.శ్రీదేవి



జిల్లా కార్యాలయంలో అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్ శ్రీదేవి

**కొడంగల్,జూన్ 10ప్రభాతవార్త** :ప్లాస్టిక్‌రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేవిధంగాఅవగాహనకార్యక్రమాలు చేపట్టాలని పురపాలక పరిపాలన, డైరెక్టర్ టీ.కె.శ్రీదేవి తెలిపారు.మంగళవారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ది పనులు,తడి,పొడి చెత్త విభజనపై ఇంటింటికి అవగాహన,ఆరోగ్య శిబిరాల నిర్వహణ,మురుగు కాలువల్లో పూడికతీత పనులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సిడిఎంఏ టీ.కే.శ్రీదేవి కడా కార్యాలయంలో నిర్వహించినసమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ పరిరక్షించ లేకపోతున్నామన్నారు.మహిళా స్వయం సంఘాల సభ్యులచే టెంట్‌హౌస్‌లను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ సంభందించిన సామాగ్రి సరఫరా లేకుండా శుభ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అమె తెలిపారు.దేశవ్యాప్తంగాపర్యావరణాన్ని కాపాడడానికి ప్రజలు భాగస్వామ్యంతో ముందుకువెళ్ళాలని అమె సూచించారు.పా ్లస్టిక్‌కు ప్రతామ్నాయంగా వాడాల్సిన వస్తువులపై కూడా ప్రజలకు తెలియజేయాలని అమె తెలిపారు. మురుగు కాలవ ల్లో ఎప్పటికప్పుడు పూడిక తీసివేసి శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.దోమల బుడద నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కారి ్మకుల ఆరోగ్య సంరక్షణకుప్రత్యేక శిబిరాలనునిర్వహించాలని అమె సూచించారు.కొడంగల్‌ను సందరమైన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇప్పటికే ప్రభుత్వం నిధులు ంజూరీ చేయడం జరిగిందని తెలిపారు ు.ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉండకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అమె అధికారులను ఆదేశించారు.అంతకుముందు మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లిలో ఏర్పాటు చేస్తున్న పార్కులో అధికారులతో కలిసి పురపాలక పరిపాలన కమిషనర్,డైరెక్టర్ టీ.కే.శ్రీదేవి మొక్కలు నాటారు.తదనంతరం పట్టణ కేంద్రంలోని జీఎన్ లాహోటీ కాలనీలోని పార్క్,పట్టణ ప్రకృతి వనంను అదేవిధంగా అమృత్ 2.0నీటి సరఫరా పథకం కింద నిర్మాణం చేస్తున్న ట్యాంకు పనులను పరిశీలించారు.సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్,కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,ఎంఏయుడి జాయింట్ డైరెక్టర్ పల్గున్ కుమార్,మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్‌లతో పాటు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పేదల కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**కీసర, జూన్10, ప్రభాతవార్త:** పేదవారి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షులుతోటకూరవజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర గ్రామంలోని ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని లబ్దిదారులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల నమ్మకం నిలబడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు 5 లక్షల రూపాయలు అందించి స్వంత ఇళ్లు గడిచే అవకాశాన్ని కల్పించడం మా ప్రధాన లక్ష్యమని అన్నారు.లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అధికారులు సహకరించాలని సూచించారు.అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇళ్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ఆరినదక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మిచడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు.ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారులను ఎంపిక చేశారన్నారు.పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణయాదవ్,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప రామారావు,పిఏసిఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఈగ శ్వేత ముదిరాజు,వేణు,మున్సిపల్ కమీషనర్ నాగమణి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి,చర్లపల్లి క్రిష్ణారెడ్డి,కర్రె బిక్షపతి,యూత్‌కాంగ్రెస్‌అధ్యక్షులు కందాడి శ్రావణ్‌రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్‌అధ్యక్షులుచీరవినోద్,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### గోవదకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

**తాండూరు టౌన్ జూన్10,ప్రభాతవార్త** : గోవదకు పాల్పడుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం కరణ్‌కోట్ పోలీసు స్టేషన్ బిజెపి నేతలు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సోమవారం రాత్రి హైదరాబాద్ రోడ్డు మార్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో గుర్తు తెలియని కొంతమంది దుండగులు గోమాత తలనర్కి పారవేయడం జరిగిందని ఈ విషయాన్ని మా పార్టీ నాయకులు హైదరాబాద్ రోడ్డు మార్గంగా వికారాబాద్ వెళుతున్న సందర్భంలో గమనించి వెంబడే పోలీసులకు సమాచారాన్ని ఫోన్ ద్వారా అందించారని ఒకవైపు గోవధ నిషేధ చట్టం అమల్లో ఉన్నప్పటికీ హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతని నరికి ఆ దేవాలయ సమీపంలో రోడ్డుపైన పారవేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు.దుస్సంఘటనకు పాల్పడిన వ్యక్తులను వెంబడే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

### రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్, జూన్ 10, ప్రభాతవార్త** : రెవెన్యూ సదస్సులకు సమస్యలతో వచ్చే రైతులకు అవగాహన కల్పించి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని అందుకు తగిన విదంగా ధరఖాస్తు ఫార్మాట్‌లో పొందుపర్చాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్‌లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సును మంగళవారం ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా ధరఖాస్తు ఫార్మాట్‌లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలుగకుండా అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో కొనసాగుతున్న ఈ సదస్సులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## యోగాపై అవగాహనపెంచుకోవాలి

**మొయినాబాద్, జూన్ 10, ప్రభాతవార్త** : యోగాతో సహజీవన సందేశం చిల్కూర్ ఆయుష్ డిస్పెన్సరీ ప్రాంగణంలో మంగళవారం ప్రముఖ యోగా శిక్షకురాలు ఎల్లని మహేశ్వరి గౌడ్, ఆధ్వర్యంలో వృక్షారోపణ కార్యాక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యాక్రమానికి వైద్యాధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సంఘసభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ కార్యాక్రమానికి మొయినాబాద్ మున్సిపాలిటిలోని చిల్కూర్ వార్డు ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేష్ హజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచే ఈ తరహా కార్యాక్రమాలు అవసరమన్నారు, డా. సముక్తరాణి మాట్లాడుతూ ఆయుష్ విధానాలు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకమైనవని పచ్చదనం అనేది ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేదిగా పనిచేస్తుందన్నారు, ఈ సందర్భంగా ఎల్లని మహేశ్వరి గౌడ్ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యారక్షణకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, మనిషి నిత్యం యోగతో ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చాన్నారు, ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతే మనలను రక్షిస్తుందని గుర్తుచేశారు, చెట్లు వాతావరణాన్ని శుద్ధిచేస్తాయి, మెక్కలు నాటడం మానవ జీవనశైలి మార్పుకు దారితీసే సాధనగా అలవర్చుకోవాలన్నారు, వాతావరణం మెరుగుపడాలంటే మెక్కలను నాటాలన్నారు, అనంతరం సమూహ యోగా ప్రదర్శన చేపట్టారు, స్వస్థ శరీరం స్వచ్ఛ వాతావరణం అనే అంశంపై ప్రజలకు సందేశమిచ్చారు, ఈ కార్యాక్రమంలో మెక్కలు నాటిన ప్రతి ఒక్కరు, సంరక్షించేందుకు సంకల్పబద్ధంగా ప్రమాణం చేశారు. మట్టిమాఫియా పై ఉక్కు పాదం సోలిపేటలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు సీజ్, మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న వారిపై, వాహన డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదుప్రభుత్వ ఆస్తుల్లను

### ఎంతటి వారైనా వదిలేది లేదు

**షాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టిని అమ్ముకుంటూ, జేబులు నింపుకుంటున్న వారిపై కేసులు నమోదు చేసినట్టు షాబాద్ తహసిల్దార్ అన్వర్ తెలిపారు. షాబాద్ తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సులభంగా డబ్బు సంపాదించేందుకు అలవాటు పడిన కొందరు ప్రభుత్వ భూముల్లోని మట్టిని అక్రమంగా ప్రైవేట్ కంపెనీలకు అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. మండల పరిధిలోని సోలిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 350 లో ఉన్న 120 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని సమాచారం తెలవడంతో సోమవారం రాత్రి దాడులు నిర్వహించామన్నారు. ప్రభుత్వ భూమి అసైన్ చేసిన వారు ఇతరులకు అమ్ముకోవడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వారి పైన సైతం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదన్నారు. ఈసీ వాగు నుండి ఇసుకను సైతం అక్రమంగా తరలిస్తున్న వారిపై దృష్టి సారించామని, త్వరలోనే వారిపై చర్యలు ఉంటాయని అన్నారు.

### నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**తాండూరు టౌన్ జూన్10,ప్రభాతవార్త :**

బెల్కటూర్ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎస్సి,ఎస్టీ కేసును నిరుగార్చి,అగ్రకుల పెత్తందారులకు కొమ్ము కాస్తున్న తాండూరు డీఎస్పిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పండ్ చేయాలని కెవిపిఎస్ ధళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం బెల్కటూర్ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తాండూరు పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ ధళిత ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ఎస్సి,ఎస్టీ,బిసి మైనార్టీ హక్కుల పోరాట సంఘం కొత్తూరు చంద్రయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్పలు మాట్లాడుతూ....బెల్కటూర్ నిందితులని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంతగ్రామం బెల్కటూరు దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులాస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని వాపోయారు.సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే,కుల వివక్ష అంటారానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయించాలని తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భారత "ఊరేగింపుచేస్తున్నసందర్బంలో పెండ్లిభరత్ ఊరేగింపు అడ్డుకొని, దళితులపై దాడిచేసిన అగ్రకుల కులదూహంకారులు, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పూలే సంఘం రఘపతి,నవీన్,అశోక్, నరేష్, పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోకుంటే మనకే నష్టం:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**బీజేపీపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్10) : ఒంటి మీద చొక్కా లేకున్నా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు బాపూజీని సామాజిక మాధ్యమాలలో ఇష్టారాజ్యంగా తిడతారు.. వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న ఆర్థిక నేరగాళ్లకు సలాం కొట్టి వెనక తిప్పుకుంటారు. ఈ దరిద్రులా మనకు ధర్మ పరిరక్షణ గురించి చెప్పేది.. వీళ్లా హిందూ జాతిని కాపాడేది.. వీళ్ల చేష్టలు రామ నామానికే అరిష్టం.. వీళ్ల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే మనకే నష్టం.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రస్థాయిలో బీజేపై ధ్వజమెత్తారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీని అవమానిస్తూ మాట్లాడే బీజేపీ నాయకులకు, ఆర్ఎస్ఎస్ నాయకులకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ప్రతి కులం, ప్రతి మతం మనదే అని భావించి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించారని, అలాంటి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రకు బీజేపీ తెరతీసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేస్తూ పదవులే అలంకారంగా బీజేపీ బతుకుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల కోసం చేసిన పని ఒక్కటి కూడా లేదన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు, జీఎస్టీలను సామాన్యులపై రుద్ది అంబానీ, ఆదానీ వంటి వాళ్లను పోషించేందుకు నడుము కట్టిందని ఆరోపించారు. భారతదేశం రాజ్యాంగాన్ని కోల్పోయే పరిస్థితిలో ఉందని, దీనిని కలిసికట్టుగా కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా భారత్ జోడో యాత్ర ద్వారా ఈ అంశాన్ని రాహుల్ గాంధీ గట్టిగా ప్రజల్లోకి తీసుకువెళ్లారన్నారు. ఆయన ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని మార్చడం బీజేపీ తరం కాదని స్పష్టం చేశారు. భారతదేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యాంగ పరిరక్షణకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారం రాదని తెలిసినా తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీదని, అధికారం కోసం ఎంతటి స్థాయికైనా దిగజారే చరిత్ర మోదీదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను అర్థం చేసుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజల వద్దకు వెళ్లాల్సిన బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉందని అన్నారు.

## దళితులపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**కొడంగల్,జూన్ 10ప్రభాతవార్త:**

బెల ్కటూర్ గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని,తాండూర్ డీఎస్పీ కార్యాలయం ముందు సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు కే.శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు శాంతియుతంగా ధర్నా చేస్తుంటే అరెస్టులు చేయడం తీవ్రమైన అన్యాయం అలాగే బాధితుడు నవీన్‌కుమార్‌తో పాఉ దళత ప్రజా సంఘాలనాయకులనుఅక్రమంగా అరెస్టు చేసి అగ్రకుల పెత్తందారులకు కొమ్ముకాస్తున్న తాండూర్ డీఎస్పీపై చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం కొడంగల్ నియోజకవర్గం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోసిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు రమేష్‌బాబులు మాట్లాడుతూ తాండూర్ మండలంలోని బెల్కటూర్ గ్రామంలో దళిత యువకుడు పెళ్ళి భరత్ అడ్డుకొని కులం పేరుతో దూషించిన వారిని అరెస్టు చేయాలని తాండూర్ డీఎస్పీ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ధర్నా చేస్తున్న క్రమంలో ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసినే తాండూర్ డీఎస్పీపై చర్యలుతీసుకొనిదళితులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. ప్రజాసంఘాలనాయకులుజగన్,గోవిందు,కనకప్ప, నరేష్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే శంకర్‌ను అభినందించిన టిపిసిసి చీఫ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్10** : మీ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్ని విషయాలలోనూ సూపర్ అంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్యేవీర్లపల్లిశంకర్‌కు ప్రత్యేకంగా అభినందనలు కురిపిస్తూ కితాబు ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ సభలో మాట్లాడుతూ.. శంకర్ షాద్‌నగర్ నియోజకవర్గానికి ఓ భరోసా అని పేర్కొన్నారు. క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ప్రగతి దిశగా దూసుకు వెళ్తున్నారని, అందరినీ కులుపుకుపోతూ నియోజకవర్గాన్ని ఒక తాటిమీదముందుకు నడిపిస్తున్నాడని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగాటిపిసిసిచీఫ్ మాటల్లో రాష్ట్రంలోనే షాద్‌నగర్ నియోజకవర్గం నెంబర్ వన్ అంటూ సంబోధించారు. అదేవిధంగా రాహుల్ గాంధీ భారతదేశాన్ని రాజకీయంగా, భౌగోళికంగా పూర్తిగా చదివిని వ్యక్తి అని అభినందించారు. ఇలాంటి వ్యక్తులకు ప్రజల అండ ఉంటే పార్టీకి ఒక పెద్దభరోసా అని ఆయన ప్రశంసించడం గమనార్హం. నియోజకవర్గంలో జరిగిన ఈ కార్యక్రమానికి రావడం తనకు ఎంతో సంతృప్తిని చ్చిందని, ఇక్కడ తనకు ఎంతో ఆదరణ లభించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### కదిలిన కాంగ్రెస్ నాయకులు

**జిల్లేడుచౌదరి గూడెం, జూన్ 10, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయాగ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారంషాద్‌నగర్‌పట్టణానికి తరలి వెల్గారు. షాద్‌నగర్ పట్టణంలోని ఇడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో జై బీమ్, జై బాపు, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు హాజరైయారు.మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తెలిపారు.

### అక్రమ కట్టడాలు పట్టించుకోని అధికారులు

**షాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 111 జీవోలో అక్రమంగా వ్యాపార సముదాయాలువెలుస్తున్నసంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. సామాన్యుడు చిన్న గూడుకట్టుకుంటే తమ ప్రతాపాన్ని చూపించే అధికారులు, 111 జీవో పరిధిలో శంషాబాద్ హైతాబాద్ రహదారికి ఆనుకొని విలాసవంతమైన కన్వెన్షన్లు, ఫంక్షన్ హాలు నిర్మించి, లక్షల రూపాయలకు కిరాయిలకిస్తూ డబ్బులు సంపాదిస్తున్న వారిని చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. అనునిత్యం ఇదే రహదారిపై జిల్లా, మండల స్థాయి అధికారులు రాకపోకలు సాగిస్తున్న అక్రమ కట్టడాలను పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అంగవైకల్య గుర్తింపు శిబిరం



మాట్లాడుతున్న బిజెపి నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త,(జూన్10** : ఎంపీ డీకే అరుణ సహకారం, జిల్లావయోవృద్ధులసంక్షేమశాఖ,అలింకోసంస్థ సౌజన్యంతో దివ్యాంగుల, వికలాంగుల అంగ వైకల్యాన్ని గుర్తించేందుకు పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతమైనట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన అవయవ, చలన పరికరాల గుర్తింపు శిబిరంలో 155 మంది పాల్గొనగా 142 మందిని అర్హులుగా గుర్తించి చలన పరికరాలను అందించే జాబితాలో చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ దివ్యాంగులు, మానసిక వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా ఎంపీ డీకే అరుణ గత వారం రోజులుగా పార్లమెంటు పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. షాద్‌నగర్‌లో ఇలాంటి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని,ఇదిఈ ప్రాంత ప్రజలకు శ్రేయస్కరమన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారిలో 142 మందిని అర్హులుగా గుర్తించి ధృవీకరణ పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. అర్హులుగా నిర్ధారణ అయిన తర్వాత వారికి త్వరలో వీల్ చైర్లు, బ్యాటరీ ట్రై సైకిల్స్, చంక కర్రలు, చేతి కర్రలు, టీఎంఎల్ కిట్స్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఉదయ, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఇమామ్, బీజేపీ నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, నందిగామ వెంకటేష్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, మోహన్ సింగ్, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, వంశీకృష్ణ, వెంకనోళ్ల వెంకటేష్, అత్తాపురం మహేందర్ రెడ్డి, మురళి, బోయ శంకర్, బోయ కుర్మయ్య, ఎదిర రాజు, పిట్టల సురేష్, అరవింద్ చారి, మోటె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### టిపిసిసి ఉపాధ్యక్షుడిగా నియమితులైన వేణు గౌడ్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**శంషాబాద్,జూన్ 10,ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గ నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్ద గోని వేణు గౌడ్ ను మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు.శంషాబాద్ మండల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వేణు గౌడ్ ను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్. ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్. జెలపల్లి నరేందర్. శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ బండి శ్రీకాంత్ యాదవ్. రమేష్. బంగారం కుమార్. మహేందర్. గుంటి నవీన్ కుమార్. ( మిట్టు). బొబ్బిలి శేఖర్. అశోక్. నజీరుద్దీన్. గణేష్ నాయక్. తాజ్ బాబా. రవీందర్ నాయక్. జగన్నాధం. రవి నాయక్. జీవన్ గౌడ్. శేఖర్. రఘు. నర్సింహ ముదిరాజ్. ఉమామహేశ్వర్ చిరంజీవి గౌడ్ పాల్గొన్నారు.

### టిపిసిసి ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోవడం హర్షనీయం

**మేడ్చల్, జూన్ 10, ప్రభాతవార్త** : రజక ముద్దుబిడ్డ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యకు టీపీసీసీ ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోవడం హర్షనీయమని తెలంగాణ రజక రంఘాల జేఏసీ చైర్మన్ పంజగారి అంజనేయులు అన్నారు. ఆయనను ఎన్నుకున్నందుకు గాను సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశాడు. తెలంగాణలో సారయ్య నాయకత్వంలో పనిచేయడానికి మేమందరం వెన్నంటే ఉంటామని తెలియజేస్తున్నామన్నారు.